తెలంగాణ.. ఖనిజశాల

గ్రూప్స్ ప్రత్యేకం
జాగ్రఫీ

ఉత్పత్తి కేంద్రాలు

- పాల్వంచ, ఇల్లెందు, చెందుపల్లి, మణుగూరు, కొత్తగూడెం, పెనగడప, సత్తుపల్లి, తాండూర్, మేడిపల్లి, కాగజ్‌నగర్, డ్రోలి, బెల్లంపల్లి, చెన్నూర్, థిర్యాని, రామగుండం, మంథని, ఖానాపూర్. సనగూడెం, ఇంద్రారాం.
- దేశం మొత్తం బొగ్గు నిల్వల్లో 20 శాతం వరకు మన రాష్ట్రంలో ఉన్నాయి,

అణు ఖనిజాలు

యురేనియం

- యురేనియం ముడి ఖనిజం పిచ్‌బ్లెండ్
- ప్రపంచ యురేనియం ఉత్పత్తిలో భారతదేశ యురేనియం ఉత్పత్తి 2 శాతం మాత్రమే.
- తెలంగాణ ప్రాంతంలో యురేనియం విస్తరించిన ప్రాంతాలు లంబాపూర్, బిట్రియాల్, కుప్పునూర్, పెద్దగట్టు, వనపర్తి, పెద్దూర్, కొత్తూరు.
- నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జిల్లాలో లభ్యమవుతాయి.
- కోరండం, గార్నెట్, గెలీనా, జిర్కోనియం, క్రయోనైట్‌లు, ఖమ్మం జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి.

కొన్ని ఇతర ఖనిజాలు

డోలమైట్

- దీన్ని ఎక్కువగా ఫెర్రో అల్లాయిడ్స్, ఇనుము, కాస్మోటిక్స్ తయారీలో ఉపయోగిస్తారు. విస్తరించిన ప్రాంతాలు ఖమ్మం, జోగులాంబ గద్వాల.
- క్వార్ట్జ విస్తరించిన జిల్లాలు నిర్మల్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, హనుమకొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, మేడ్చల్ మల్కాజిగిరి

ఫెల్డ్‌స్పార్

- విస్తరించిన జిల్లాలు భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి.

బంకమట్టి

- విస్తరించి ఉన్న జిల్లాలు మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్

లాటరైట్ విస్తరించి ఉన్న జిల్లాలు

- ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, కరీంనగర్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ, గద్వాల, వికారాబాద్, రంగారెడ్డి, ములుగు.

స్టోన్‌మెటల్ విస్తరించి ఉన్న జిల్లాలు

- ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, సిద్దిపేట, నాగర్ కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్.

మైనింగ్

- మైనింగ్‌కు అనువైన ఖనిజాలు రాష్ట్రంలో ఉన్నాయి.
- మైనింగ్, క్వారియింగ్ కార్యకలాపాల కోసం 88,809 హెక్టార్ల భూమిని లీజుకు తీసుకున్నారు.
- రాష్ట్రంలో 1,904 మినరల్ పరిశ్రమలు ఉన్నాయి.
- రాష్ట్రంలో అత్యధిక మినరల్ పరిశ్రమలు గల జిల్లాలు
  1) జోగులాంబ గద్వాల (723)
  2) ఖమ్మం (463)
  3) వికారాబాద్ (234)
  4) కుమ్రంభీం ఆసిఫాబాద్ (183)
- 2019-20లో రాష్ట్రం మొత్తం ఆదాయంలో మినరల్ ఉత్పత్తి ద్వారా ఆదాయం 37,15.78 కోట్లు
- 2014-15 నుంచి 2019-20 మధ్య రాష్ట్ర మినరల్ రాబడి రూ. 19,776 కోట్లు.
- 2014-15 నుంచి 2019-20లో రూ. 48,48.85 కోట్లు వచ్చింది.
- 2021 నవంబర్ నాటికి ఇసుకను వెలికితీసే 70 ఇసుక బేరింగ్ ప్రాంతాల్లో పని చేయడానికి సిద్ధంగా ఉంది. మరో 100 ఇసుక బేరింగ్ ప్రాంతాలు 2021-22 చివరి వరకు పనిచేశాయి. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు కార్పొరేషన్ ఇసుకను గృహ నిర్మాణం, నీటి పారుదల రంగాలకు సరఫరా చేస్తుంది.
- 2020-21లో ఇసుక తవ్వకాల వల్ల రాష్ట్ర ఖజానాకు రూ. 783.75 కోట్లు వచ్చాయి. వీటితో నేరుగా 5,250 మందికి ఉపాధి కల్పించింది. 2021-22 నవంబర్ వరకు రాష్ట్ర ఖజానాకు 545 కోట్లు ఆదాయం వచ్చింది. ఇందులో మూడింతలు మినరల్ ఫౌండేషన్‌కు వెళుతుంది. ఇది కచ్చితంగా స్థానిక జనాభాకు ప్రయోజనం చేకూర్చడానికి ఉపయోగిస్తారు. ఈ నిధుల ద్వారా స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలను, పాఠశాలలు, ఆరోగ్య సౌకర్యాలు, మరుగుదొడ్ల సౌకర్యాలను కల్పిస్తుంది.
- అక్రమ ఇసుక తవ్వకాలను పర్యవేక్షించడానికి, అరికట్టడానికి, కొనుగోలు చేసే ఇసుక ధరలను తెలియజేయడానికి, ఇసుక అక్రమ రవాణాను నిరోధించడానికి టీఎస్‌ఎండీసీ ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసింది.
- సాండ్ సేల్స్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ వారు Skoch గ్రూప్ నుంచి 2020 డిజిటల్ ఇండియా గోల్డ్ అవార్డును పొందారు.
- 2020-21 నివేదిక ఆధారంగా గనులు, ఖనిజాల ద్వారా అత్యధిక ఆదాయం లభించిన మొదటి 3 జిల్లాలు : కరీంనగర్, సిద్దిపేట, సూర్యాపేట
- చివరి మూడు జిల్లాలు జోగులాంబ గద్వాల, వనపర్తి, కుమ్రంభీం ఆసిఫాబాద్
- యురేనియం నిక్షేపాలు, నల్లగొండ జిల్లాలోని లంబాపూర్ పులిచెర్ల, నమ్మపురం, ఎల్లాపురం గ్రామాల్లో 11 మెట్రిక్ టన్నుల వరకు ఉన్నాయి.

జిల్లాలు- లభించే ఖనిజాలు

ఆదిలాబాద్ :	మాంగనీస్, సున్నపురాయి, స్టోన్‌మెటల్, లాటరైట్
మంచిర్యాల:	సున్నపురాయి, వైట్ క్లే, మెటల్, బొగ్గు, సాధారణ ఇసుక, స్లోవింగ్ ఇసుక
నిర్మల్:	రోడ్ మెటల్, క్వార్ట్జ
కుమ్రంభీం ఆసిఫాబాద్:	సున్నపురాయి, స్టోన్‌మెటల్, వైట్ క్లే, లాటరైట్
జగిత్యాల :	కలర్‌గ్రానైట్, స్టోన్ మెటల్
పెద్దపల్లి :	బొగ్గు, స్టోనింగ్ శాండ్, సున్నపురాయి, రోడ్‌మెటల్, కలర్ గ్రానైట్, లాటరైట్
రాజన్న సిరిసిల్ల :	కలర్ గ్రానైట్, స్టోన్ మెటల్, క్వార్ట్జ
నిజామాబాద్ :	రోడ్‌మెటల్, క్వార్ట్జ, కలర్ గ్రానైట్, గ్రాఫైట్
కామారెడ్డి:	రోడ్‌మెటల్, క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, లాటరైట్ బ్లాక్ గ్రానైట్
హనుమకొండ:	బ్లాక్ గ్రానైట్, స్టోన్ మెటల్, క్వార్ట్జ, ఐరన్‌ఓర్
వరంగల్ :	లాటరైట్, బ్లాక్ గ్రానైట్, స్టోన్ మెటల్, కలర్ గ్రానైట్
జయశంకర్:	బొగ్గు, ఐరన్‌ఓర్, రోడ్ మెటల్
జనగామ:	రోడ్‌మెటల్, బ్లాక్ గ్రానైట్
మహబూబ్‌నగర్:	బ్లాక్ గ్రానైట్, స్టోన్ మెటల్, లాటరైట్, ఐరన్‌ఓర్, శాండ్, మార్బుల్, బెరైటీస్
ఖమ్మం:	డోలమైట్, బెరైటీస్, మైకా, కోరండం, గ్రానైట్, కలర్ గ్రానైట్, బ్లాక్ గ్రానైట్, క్రోమైట్ మార్బుల్, క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, స్టోన్‌మెటల్
భద్రాద్రి కొత్తగూడెం :	బొగ్గు, రాగి, తగరం, గార్నెట్, రోడ్‌మెటల్, క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, మార్బుల్
మెదక్:	రోడ్‌మెటల్, క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, కలర్ గ్రానైట్
సంగారెడ్డి:	క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, గ్రానైట్ రోడ్ మెటల్
సిద్దిపేట:	కలర్‌గ్రానైట్, స్టోన్ మెటల్, క్వార్ట్జ
మహబూబ్‌నగర్:	బ్లాక్ గ్రానైట్, కలర్‌గ్రానైట్, క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, రోడ్‌మెటల్
వనపర్తి:	క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, బ్లాక్‌గ్రానూట్, రోడ్‌మెటల్, సాధారణ ఇసుక
నాగర్‌కర్నూల్:	స్టోన్‌మెటల్, క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, బ్లాక్ గ్రానైట్
జోగులాంబ గద్వాల:	లాటరైట్, డోలమైట్, కలర్‌గ్రానైట్, బ్లాక్ గ్రానైట్, రోడ్ మెటల్
నల్లగొండ:	క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, కలర్ గ్రానైట్, బ్లాక్ గ్రానైట్, రోడ్‌మెటల్, లైమ్‌స్టోన్, శ్లాబ్స్
సూర్యాపేట:	సున్నపురాయి, స్టోన్‌మెటల్, బ్లాక్‌గ్రానైట్, కలర్‌గ్రానైట్, పున్నపురాయి, శ్లాబ్స్
యాదాద్రి భువనగిరి:	రోడ్‌మెటల్, కలర్‌గ్రానైట్, సాధారణ ఇసుక
వికారాబాద్:	పుల్లర్స్, ఎర్త్, క్వార్ట్జ, స్టోన్‌మెటల్, లాటరైట్, సున్నపురాయి, బ్లాక్ గ్రానైట్
మేడ్చల్- మల్కాజిగిరి:	రోడ్‌మెటల్, బ్లాక్‌కలర్ గ్రానైట్, క్వార్ట్జ, ఫీల్డ్‌స్పార్, ఎమ్‌థెస్ట్
రంగారెడ్డి :	రోడ్‌మెటల్, లాటరైట్, ఫీల్డ్‌స్పార్, క్వార్ట్జ, బ్లాక్ గ్రానైట్, పుల్లర్స్ ఎర్త్

ప్రధాన పరిశ్రమల్లో

మొదటిస్థానం: గ్రానైట్ కటింగ్ పాలిషింగ్ -36 శాతం
స్టోన్ క్రషింగ్ 23 శాతం
ఇటుక బట్టీలు 12 శాతం
రాతి పలకలు 9 శాతం
కాంక్రీట్ రెడీమిక్స్ – 6 శాతం ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ

- మైనింగ్ కార్యకలాపాల ద్వారా ఖనిజ వనరులను అభివృద్ధి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ (టీఎస్‌ఎండీసీ) బాధ్యత వహిస్తుంది.
- టీఎస్‌ఎండీసీని గనుల మంత్రిత్వశాఖ 2016లో జాతీయ అన్వేషణ సంస్థగా గుర్తించింది. దీని ద్వారా టీఎస్‌ఎండీసీ రాష్ట్రం లోపల, రాష్ట్రం వెలుపల ఖనిజాల అన్వేషణ చేయవచ్చు.

- యూరేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారికి యూసీఐఎల్ 542 హెక్టార్ల భూమి కేటాయించారు. దీనికి సంబంధించి పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ మంజూరు చేసింది.
- సున్నపురాయి నిక్షేపాలు అధికంగా నల్లగొండ, రంగారెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో కలవు. మొత్తం ఈ జిల్లాల్లో 24 సిమెంట్ ఫ్యాక్టరీలున్నాయి.
- మాంగనీస్ నిక్షేపాలు ఆదిలాబాద్ జిల్లాలో కలవు. ఇక్కడ ఇంతకు ముందు మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (MOIL)వారు నిక్షేపాలను వెలికి తీశారు. ఇప్పుడు ప్రైవేట్ రంగం వారు నడిపిస్తున్నారు.
- తెలంగాణలోని ఖమ్మం జిల్లాను భూగర్భ ఖనిజ శాలగా పేర్కొంటారు.
- రాష్ట్రంలో అత్యధికంగా యురేనియం నిక్షేపాలు నల్లగొండ జిల్లాలో ఉన్నాయి.
- దక్షిణ భారతదేశంలో బొగ్గు గనుల ద్వారా 10 శాతం బొగ్గు ఉత్పత్తి అవుతుంది.
- ఇనుప ఖనిజాలు, వివిధ రకాల గ్రానైట్ ఖమ్మం జిల్లాలో లభ్యమవుతుంది.
- షాబాద్ బండలను 'తాండూర్ నీలి సున్నపు రాయి' బండలని అంటారు. ఇవి ఫ్లోరింగ్ చేయడానికి ఉపయోగిస్తారు. ఇవి రంగారెడ్డి జిల్లాలో కలవు. షాబాద్ బండలు దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రాముఖ్యత కలిగినవి.
- నైశిక్ గ్రానైట్ అనేది నిజామాబాద్ జిల్లాలో భీంగల్ పరిసర ప్రాంతాల్లో లభ్యమవుతుంది.
- డోలమైట్, డైక్స్ అనేవి ఖమ్మం, వరంగల్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో లభిస్తాయి.
- తెలంగాణలో వివిధ రకాలైన శిలలు, ఖనిజాలు ప్రపంచ వ్యాప్తంగా తెలియడం వల్ల దీన్ని రత్న గర్భ అని పిలుస్తారు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

సీఏపీఎఫ్‌లో 4,187 ఎస్ఐ ఖాళీలు

- ఢిల్లీ పోలీస్, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)లో ఎస్ఐ ఖాళీల భర్తీకి నిర్వహించే రిక్రూట్‌మెంట్ టెస్ట్ నోటిఫికేషన్‌ను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) విడుదల చేసింది. మొత్తం 4,187 ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటిలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ)లో సబ్ ఇన్‌స్పెక్టర్ (జీడీ)- 4001 ఖాళీలు, ఢిల్లీ పోలీస్ విభాగంలో ఎస్ఐ (ఎగ్జిక్యూటివ్) పురుషులు-125, మహిళలు-61 ఖాళీలు ఉన్నాయి. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై, నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉన్నవారు అర్హులు. 2024 ఆగస్టు 1 నాటికి వయస్సు 20-25 ఏండ్ల మధ్య ఉండాలి. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే కంప్యూటర్ బేస్ట్ టెస్ట్, పీఈటీ/పీఎస్‌టీ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వైద్య పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్‌లో మార్చి 28లోగా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: https://ssc.gov.in చూడవచ్చు

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

మేనేజ్‌లో

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్)లో కింది ఆన్‌లైన్ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సులు:** పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్, పీజీడీ ఇన్ అగ్రి-వేర్‌హౌజింగ్ మేనేజ్‌మెంట్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మార్చి 31
- **వెబ్‌సైట్:** https://manage.gov.in

జిప్‌మర్‌లో...

జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (జిప్‌మర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** డిప్యూటీ డైరెక్టర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, లా ఆఫీసర్, లైఫ్ గార్డ్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 29
- **వెబ్‌సైట్:** www.jipmer.edu.in

అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు

న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఏఎస్‌ఆర్‌బీ) కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 21
- **పోస్టులు:** అసిస్టెంట్ డైరెక్టర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మే 2
- **వెబ్‌సైట్:** http://asrb.org.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- ఎకానమీ, కరెంట్ అఫైర్స్ (గ్రూప్స్) కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

సర్వాయి పాపన్న ఏ మొఘల్ చక్రవర్తికి సమకాలీనుడు?

డీఎస్సీ ప్రత్యేకం
సోషల్ స్టడీస్

66. కంచర్ల గోపన్నను జైలులో పెట్టిన గోల్కొండ సుల్తాన్?
    1) అబ్దుల్లా కుతుబ్ షా
    2) మహ్మద్ కులీ కుతుబ్ షా
    3) అబుల్ హసన్ తానీషా
    4) జంషీద్ కులీ
67. హుస్సేన్‌సాగర్ ఎవరి కాలంలో నిర్మించారు?
    1) సుల్తాన్ ఇబ్రహీం కుతుబ్‌షా
    2) అబ్దుల్లా కుతుబ్‌షా
    3) అబుల్ హసన్ తానీషా
    4) జంషీద్ కులీ
68. దక్కన్ ఉర్దూ భాష ఎవరి కాలంలో గ్రాంధిక భాష హోదా పొందింది?
    1) ఇబ్రహీం కులీ కుతుబ్ షా
    2) అబుల్ హసన్ తానీషా
    3) మహ్మద్ కులీ కుతుబ్‌షా
    4) మహ్మద్ కుతుబ్ షా
69. హుస్సేన్‌సాగర్ నిర్మించిన సంవత్సరం?
    1) 1558 2) 1560
    3) 1562 4) 1564
70. స్వాతంత్ర్య దినోత్సవం రోజు భారత ప్రధాని జాతినుద్దేశించి ఎక్కడి నుంచి ప్రసంగిస్తారు?
    1) కుతుబ్ మినార్ 2) ఎర్రకోట
    3) పార్లమెంటు భవన్
    4) రాష్ట్రపతి భవన్
71. మొఘలుల అధికారాన్ని ధిక్కరించిన రాజపుత్రులు?
    1) రణతంబోర్ పాలకులు
    2) చిత్తోడ్ పాలకులు
    3) మార్వార్ పాలకులు
    4) అంబర్ పాలకులు
72. సర్వాయి పాపన్న ఏ మొఘల్ చక్రవర్తికి సమకాలీనుడు?
    1) బాబర్ 2) అక్బర్
    3) షాజహాన్ 4) ఔరంగజేబు
73. అసాఫియా గ్రంథాలయాన్ని నిర్మించినవారు?
    1) మీర్ ఉస్మాన్ అలీఖాన్
    2) సిరాజుద్దౌలా
    3) మీర్ మహబూబ్ అలీఖాన్
    4) నిజాం-ఉల్ ముల్క్
74. 1908లో మూసీనది వరదలు తీవ్రంగా వచ్చినప్పుడు సహాయ కార్యక్రమాలు చేపట్టిన నిజాం?
    1) మహబూబ్ అలీఖాన్
    2) మీర్ ఉస్మాన్ అలీఖాన్
    3) అఫ్జలుద్దౌలా 4) నాసిరుద్దౌలా
75. ఔరంగజేబు మొఘల్ సామ్రాజ్యంలో విలీనం చేసిన దక్కన్ రాజ్యాలు?
    1) బీజాపూర్ 2) గోల్కొండ
    3) అహ్మద్ నగర్ 4) 1, 2
76. రాజపుత్ర స్త్రీలకు జన్మించిన మొఘల్ యువరాజులు?
    1) జహంగీర్ 2) అక్బర్
    3) షాజహాన్ 4) 1, 2
77. షాజహాన్ తల్లి పేరు?
    1) అంబర్ రాకుమార్తె
    2) యేవాఢ్ రాణి
    3) జోధ్‌పూర్ యువరాణి
    4) జైసల్మీర్ రాకుమార్తె
78. అక్బర్‌నామా గ్రంథ రచయిత?
    1) తులసీదాస్ 2) అబుల్ ఫజల్
    3) అమీర్ ఖుస్రూ 4) అక్బర్
79. స్వతంత్ర మరాఠా రాజ్యాన్ని స్థాపించినవారు?
    1) గోవింద్ సింగ్
    2) బాలాజీ విశ్వనాథ్
    3) శివాజీ 4) సాహూ
80. అసఫ్‌జాహీ వంశ పాలనను హైదరాబాద్‌లో స్థాపించినవారు ఎవరు?
    1) నాసర్ జంగ్ 2) నిజాం అలీ
    3) సలాబత్ జంగ్ 4) చిన్‌లిచ్ ఖాన్
81. 1764లో ఫ్రెంచివారు ఓడించిన భారతీయ పాలకుడు?
    1) హైదరాబాద్ నిజాం
    2) మరాఠా పీష్వా
    3) ఆర్కాట్ నవాబు
    4) మైసూర్ సుల్తాన్
82. 1857 తిరుగుబాటు కాలంలో హైదరాబాద్‌లోని బ్రిటీష్ రెసిడెన్సీని ముట్టడించింది ఎవరు?
    1) రావు సాహెబ్
    2) తుర్రెబాజ్‌ఖాన్
    3) పీర్ సాహెబ్
    4) నానా సాహెబ్
83. స్వదేశీ రాజుల ఆస్థానంలో ఉంటూ వారిని నియంత్రించే ఆంగ్లేయ అధికారి?
    1) గవర్నర్ 2) వైస్రాయ్
    3) రెసిడెంట్ 4) చీఫ్ కమిషనర్
84. తూర్పు ఇండియా కంపెనీకి రాయల్ చార్టర్ ద్వారా వ్యాపార గుత్తాధిపత్యం ఇచ్చిన ఇంగ్లండ్ పాలకుడు?
    1) మొదటి జేమ్స్
    2) విక్టోరియా రాణి
    3) రెండో జేమ్స్
    4) ఎలిజబెత్ రాణి
85. మద్రాసు ప్రాంత ఉత్తర సర్కార్ జిల్లాలను ఆంగ్లేయులకు ఇచ్చినవారు?
    1) హైదరాబాద్ నిజాం
    2) ఆర్కాట్ రాజు
    3) విజయనగర వాసులు
    4) గోల్కొండ సుల్తానులు
86. చివరి మొఘల్ చక్రవర్తి?
    1) రెండో షా ఆలం
    2) బహదూర్ షా జాఫర్
    3) రెండో జేమ్స్ 4) అహ్మద్ షా-2
87. 1857 తిరుగుబాటు తర్వాత భారతీయులకు పలు హామీలు ప్రకటన జారీ చేసిన ఇంగ్లండ్ రాణి?
    1) ఎలిజబెత్ 2) విక్టోరియా
    3) క్యాథరీన్ 4) అలెగ్జాండ్రియా
88. రాష్ట్ర కూటులు ఎవరికి సామంతులు?
    1) చోళులు 2) చాళుక్యులు
    3) గుప్తులు 4) పల్లవులు
89. పుట్టుకతో క్షత్రియులు కానివారు రాజ్యాపాలన చేపట్టేటప్పుడు చేసే సంస్కారం?
    1) హిరణ్య గర్భ 2) అశ్వమేధ
    3) రాజసూయ 4) వాజపేయి
90. కితాబ్-హుల్-హింద్ అనే అరబిక్ గ్రంథాన్ని రచించినది?
    1) అల్ బెరూనీ 2) మహ్మద్ గవాన్
    3) పిరదౌసి 4) అమీర్ ఖుస్రూ
91. కింది వాటిలో తప్పుగా ఉన్న జతను గుర్తించండి.
    1) గంగులు-ఒడిశా
    2) చెర-కేరళ
    3) రాష్ట్ర కూటులు-తమిళనాడు
    4) పాండ్యులు-తమిళనాడు
92. కాకతీయుల రాజధానిని హనుమకొండ నుంచి ఓరుగల్లుకు మార్చిన రాజు?
    1) గణపతిదేవుడు 2) రుద్రమదేవి
    3) రుద్ర దేవుడు 4) ప్రతాపరుద్రుడు
93. విజయనగర సామ్రాజ్యంలో సామాన్య ప్రజలు ఎన్నో భాగంలో నివసించారు?
    1) మొదటి భాగం 2) రెండో భాగం
    3) మూడో భాగం 4) నాలుగో భాగం
94. పర్షియాలో హుమాయూన్‌కు సహకరించిన రాజు?
    1) సఫావిద్‌షా 2) హరూన్
    3) కాశీం 4) అల్‌బెరూనీ
95. సుల్హా-హీ-కుల్ విధానాన్ని ప్రవేశపెట్టినవారు?
    1) బాబర్ 2) అక్బర్
    3) షాజహాన్ 4) హుమయూన్
96. డా.బీఆర్ అంబేద్కర్ జీవిత కాలం?
    1) 1881-1959
    2) 1891-1956
    3) 1899-1961
    4) 1888-1951
97. కింది వాటిలో డా.బీఆర్ అంబేద్కర్ నిర్వహించిన పదవి?
    1) రాజ్యాంగ సభ అధ్యక్షులు
    2) రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులు
    3) రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షులు
    4) రాజ్యాంగ సభ సలహాదారులు
98. స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ శాఖ మంత్రి?
    1) బీఆర్ అంబేద్కర్
    2) జాన్ మథాయ్
    3) బాబూ జగజ్జీవన్‌రామ్
    4) హీరాలాల్ జె.కానియా
99. అంబేద్కర్ 9 సంవత్సరాల వయస్సులో 1901లో కోరెగావ్ వెళ్లినప్పుడు అతడిని బండి ఎక్కించుకోడానికి అక్కడివారు నిరాకరించడానికి కారణం?
    1) అంబేద్కర్ వద్ద డబ్బు లేకపోవటం
    2) బండిలో ఖాళీ లేకపోవటం
    3) అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వ్యక్తి కావడం
    4) అంబేద్కర్‌కు అక్కడి భాష తెలియకపోవడం
100. జూఠన్ అనే జీవిత చరిత్రను రాసినవారు?
    1) ఓం నరేష్ వాల్మీకి
    2) ఓం ప్రకాశ్ వాల్మీకి
    3) ఓం సురేష్ వాల్మీకి
    4) ఓం మహేష్ వాల్మీకి
101. భారత దేశంలో కుల వ్యవస్థ ఎవరి కాలంలో ఏర్పడింది?
    1) వేటగాళ్ల సమాజంలో
    2) వేదకాల సమాజంలో
    3) శిలాయుగ సమాజంలో
    4) తొలిగణ రాజ్యాల కాలంలో
102. మధ్యాహ్న భోజన పథకాన్ని మొదట ప్రారంభించిన రాష్ట్రం?
    1) కర్ణాటక 2) తమిళనాడు
    3) ఏపీ 4) కేరళ
103. మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని రాష్ట్రాలు ఆరు నెలల్లోపు ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంవత్సరం?
    1) 2000 2) 2001
    3) 2062 4) 2003
104. రాష్ట్రాల్లో ఎగువ సభకు గల పేరు?
    1) విధాన సభ 2) శాసన పరిషత్
    3) శాసన సభ 4) శాసన మండలి
105. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య?
    1) 115 2) 117
    3) 119 4) 121
106. శాసనసభ సంవత్సరానికి కనీసం ఎన్నిసార్లు సమావేశమవుతుంది?
    1) నాలుగుసార్లు 2) మూడుసార్లు
    3) రెండుసార్లు 4) ఒకసారి
107. శాసనసభ కాల పరిమితికి సంబంధించి సరైన వాక్యం?
    1. రాష్ట్ర శాసన సభ కాలపరిమితి ఐదు సంవత్సరాలు
    2. శాసనసభ కాలపరిమితి కన్నా ముందే గవర్నర్ రద్దు చేయొచ్చు
    3. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో శాసనసభ కాలపరిమితి ఒక సంవత్సర కాలానికి పార్లమెంటు పెంచొచ్చు
    1) 1, 2, 3 2) 1, 3
    3) 1, 2 4) 2, 3
108. శాసన మండలి సభ్యుడిని ఏ విధంగా వ్యవహరిస్తారు?
    1) ఎమ్మెల్యే 2) ఎమ్మెల్సీ
    3) ఎంపీటీసీ 4) ఎంపీ
109. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గంలో సగటున గల ఓటర్ల సంఖ్య?
    1) 1.3 లక్షలు 2) 1.5 లక్షలు
    3) 1.7 లక్షలు 4) 2.0 లక్షలు
110. శాసనసభ సభ్యుడు పోటీ చేయటానికి కావాల్సిన కనీస వయస్సు?
    1) 21 సం. 2) 25 సం.
    3) 30 సం. 4) 35 సం.
111. సంకీర్ణ ప్రభుత్వం అంటే?
    1) శాసనసభలో పూర్తి మెజారిటీ సాధించిన పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం
    2) రెండు మూడు పార్టీలు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వం
    3) సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వం
    4) దేశంలో తక్కువ మతాలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం
112. శాసనసభ అధ్యక్షుడిగా వ్యవహరించేవారు?
    1) స్పీకర్ 2) ముఖ్యమంత్రి
    3) గవర్నర్
    4) శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి
113. తెలంగాణ శాసనసభలో షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించిన సభ్యుల సంఖ్య?
    1) 19 2) 17 3) 12 4) 9
114. తెలంగాణ రాష్ట్రంలో ఒక బిల్లు చట్టంగా మారాలంటే ఎవరు ఆమోదించాలి?
    1) శాసనసభ
    2) శాసనసభ, శాసన మండలి
    3) శాసనసభ, శాసన మండలి, గవర్నర్, రాష్ట్రపతి
    4) శాసనసభ, శాసన మండలి, గవర్నర్
115. తెలంగాణ శాసనసభలో రిజర్వేషన్లు కలిగిన వర్గాలు?
    1) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలు
    2) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఆంగ్లో ఇండియన్లు
    3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలు, స్త్రీలు
    4) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఆంగ్లో ఇండియన్లు, వెనుకబడిన వర్గాలు, స్త్రీలు

సమాధానాలు

66. 3	67. 1	68. 3	69. 3
70. 2	71. 2	72. 4	73. 3
74. 1	75. 4	76. 4	77. 3
78. 2	79. 3	80. 4	81. 3
82. 2	83. 3	84. 4	85. 1
86. 2	87. 2	88. 2	89. 1
90. 1	91. 3	92. 3	93. 4
94. 1	95. 2	96. 2	97. 2
98. 1	99. 3	100. 2	101.2
102. 3	103. 2	104. 4	105. 3
106. 3	107. 1	108. 2	109. 3
110. 2	111. 2	112. 1	113. 3
114. 4	115. 2		

ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్, 9441022571